🌐 : www.aknu.edu.in

✉ : nannayavani@aknu.edu.in

▶ : nannayanewstv

f : Adikavi Nannaya University

✆ : 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు

డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 1 | 03-10-2022 | పుటలు : 4



## అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ!!



అందరికీ శరన్నవరాత్రుల దసరా శుభాకాంక్షలు!!

- నన్నయవాణి

## విశ్వవిద్యాలయ సమాచారవాణి




నన్నయవాణి రెండేళ్లు పూర్తి చేసుకుని మూడవ ఏడాదిలోనికి వెళుతున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు!!

సహాయ సహకారాలను అందిస్తున్న విశ్వవిద్యాలయ అధికారులకు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు, అభిమాన పాఠకులకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

ధన్యవాదాలతో...

- సంపాదక మండలి

నన్నయవాణి

# సైన్స్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలి


**29.09.22 (మీడియాసెల్)** ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రీయ విజ్ఞానంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్టమెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో "మానవ మరియు జంతు ఆరోగ్యం కొరకు వాహక సంబంధిత వ్యాధుల నివారణకు అణు జన్యు విధానాల ద్వారా టీకాల అభివృద్ధి" అనే అంశంపై అంతర్జాతీయ అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, ప్రధాన వక్తగా కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ (KSU)లో వెక్టర్-బోర్న్ డిసీజెస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ ఆచార్య రోమన్ గంటా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వాహక సంబంధిత వ్యాధులకు టీకాలు వేయడం 18వ శతాబ్దంలో మశూచి చికిత్స కోసం ప్రారంభించబడిందన్నారు. వ్యాక్సిన్‌లు వాహక సంబంధిత సూక్ష్మజీవుల క్షీణత లేదా నిష్క్రియం చేయడంపై మొదట అభివృద్ధి చేయబడ్డాయన్నారు. విద్యార్థులకు వ్యాక్సిన్ తయారీలో జ్ఞానాన్ని పెంపొందించేందుకు కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ (KSU)లో వెక్టర్-బోర్న్ డిసీజెస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ డా.రోమన్ గంటా విశ్వవిద్యాలయానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనుభవజ్ఞుల ద్వారా విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానంపై పట్టు సాధించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. ఆచార్య రోమన్ గంటా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్యను అభ్యసించే మహిళల సంఖ్య పెరగడం హర్షనీయమన్నారు. సైన్స్ లో కూడా ఇటీవల కాలంలో మహిళలు పురోగతిని సాధిస్తున్నారని తెలియజేసారు. మానవ మరియు జంతు ఆరోగ్యం కొరకు వాహక సంబంధిత వ్యాధుల నివారణకు అణు జన్యు విధానాల ద్వారా టీకాల అభివృద్ధిపై చక్కని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు. మాలిక్యులర్ బయాలజీలో పురోగతులు వ్యాక్సినాలజీ రంగానికి కొత్త దృక్కోణాలను జోడించా యన్నారు. డి.ఎన్.ఏ వ్యాక్సిన్‌లు, నాన్-రెప్లికేటింగ్ వెక్టర్‌లను కలిగి ఉంటాయని, ఇవి సంప్రదాయ టీకాలతో పోలిస్తే బలమైన మరియు దీర్ఘకాలిక సెల్యులార్ రోగనిరోధక ప్రతిస్పందనలను ప్రేరేపిస్తాయన్నారు. రీకాంబినెంట్ టీకా సాంకేతి కతలను ఉపయోగించి, అలాగే మానవులు మరియు జంతువులలో వివిధ వైరల్ వ్యాధుల సంభావ్య ప్రమాదాలతో సహా టీకా అభివృద్ధికి కొత్త విధానాలు మరియు వ్యూహాలను ఉపయోగించి ప్రధాన పురోగతులు సాధించ బడ్డాయన్నారు. అలాగే వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు నాయకత్వంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి, సభాధ్యక్షులు డా.పి.విజయ నిర్మల, ప్రిన్సిపాల్ ఆచార్య కె.రమనేశ్వరి, డా.ఎ.మట్టారెడ్డి, డా.డి.కళ్యాణి, రోమన్ సుహాసిని, విశ్రాంత ఉపాధ్యాయులు మాతృదేవి, అప్పలమూర్తి మరియు లైఫ్ సైన్సెస్ విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలచేసి గెస్ట్ లెక్చర్ ను ప్రారంభిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య రోమన్ గంటా




గోచిపాతగట్టుకుని జాతిమానంబు నిలిపినట్టి ఖద్దరు నేతగాడు విశ్వసామరస్య విజ్ఞాన సంధాత! కామిత ప్రదాత, గాంధీ తాత!!

అక్టోబర్ 2

## గాంధీ జయంతి శుభాకాంక్షలు!!

- నన్నయవాణి



అక్టోబర్ 2

## లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

లాల్ బహదుర్ శాస్త్రి భారతదేశ రెండవ ప్రధానమంత్రి, భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్రధారి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు.




## మంచి మాట

వజ్రాన్ని మెరుగుపెట్టేకొద్దీ మరింత ప్రకాశిస్తుంది. అలాగే సాధారణ వ్యక్తిని తగిన శిక్షణతో ప్రతిభావంతునిగా, మహాత్మునిగా చేయవచ్చు.

- సోక్రటీస్

## సంపాదకీయం



# "విజయ"వాడ!

యాదేవీ సర్వ భూతేషు శక్తి రూపేణ సంస్థితా! అంటూ జాతి అంతా ఆమెను పూజించే రోజు విజయదశమి. సకల శుభాలను అనుగ్రహించే జగన్మాత పండుగ. ఖగోళ శాస్త్రాన్ని బట్టి ఆశ్వయుజ శుక్ల దశమి నాటి సాయం సంధ్యలో నక్షత్రాలు దర్శనమిచ్చే సమయమే విజయం. అందుకే ఆరోజు విజయదశమి.

మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించటంతో లోకానికి వెలుగు వచ్చిన రోజుగా చెబుతారు.బహుశా మనిషిలోని రాక్షసాంశే మహిషాసురుడు. దానిని సంహరించటమే వెలుగు. తమసోమా జ్యోతిర్గమయ అంటాం కదా! చీకట్లోంచి వెలుగులోనికి. మనిషిలోని అరిషడ్వర్గాలనే ఆరుగురు శత్రువులే మహిషాసురుడు.ఆ శత్రువులను నియంత్రణలోనికి తెచ్చుకోవటం ప్రతి మనిషి చేయాల్సిన పని.దానికి చాలా సాధన అవసరం.నిర్మలమైన భక్తి, నిష్కల్మషమైన హృదయంతో ప్రవర్తిస్తే అదే నిజమైన విజయదశమి.

సృష్టి ,స్థితి,లయకారకులకు తమ తమ పనుల్ని నెరవేర్చేలా యుగాలని నడిపిస్తున్న ఆదిపరాశక్తి.నాలుక మీద సరస్వతి, వక్షస్థలం మీద లక్ష్మి,శరీరంలో సగభాగంగా పార్వతి - ఈ త్రిశక్తి , స్త్రీ శక్తి సమష్టి పండుగే విజయదశమి.శ్రీవాణీగిరిజాశ్చిరాయ దధతో వక్షో ముఖాంగేషు... అన్నారునన్నయ.అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ... అని బమ్మెర పోతన భాగవతంలో దుర్గమ్మను స్తుతించారు. స్త్రీకి ఇంత గొప్పతనాన్నిచ్చింది మన భారతదేశం. స్త్రీలో వాక్ శక్తి,ఐశ్వర్యశక్తి,సాహసశక్తి గూఢంగా నిక్షిప్తం చేయబడి ఉన్నాయి.ఆ స్త్రీ శక్తుల విజయానికి నిలువెత్తు నిదర్శనమే దసరా!

లౌకికంగా ఆకాశంలో సగం అంటూ స్త్రీ కోసం ప్రస్తుతం చట్టాలు చేస్తున్నారు కానీ వేల సంవత్సరాల క్రితమే స్త్రీని మహోన్నతమైన శక్తిగా భావించారు. ఆమెకు అండదండలు, ఆయుధాలు అందిస్తే ఎంత బలవంతురాలిగా మారుతుందో, దుష్టశక్తుల్ని అణచగలదో,స్త్రీ శక్తి ఎంత గొప్పదో మన భారతీయ సాహిత్యం నిండా బోలెడన్ని తార్కాణాలున్నాయి.

దుర్గ అంటే దుర్గతులను నాశనం చేసేదని అర్థం.ఆంధ్రదేశంలో కృష్ణానది తీరాన ఇంద్రకీలాద్రి మీద వెలసింది కనకదుర్గ క్షేత్రం. బెజవాడ కనకదుర్గమ్మ అని అంటాం. ఇంద్రకీలాద్రి సమీపంలో ఉన్న కృష్ణానది సహ్య పర్వతాల నుంచి ప్రవహిస్తూ వస్తుంది.వస్తూ తనతో పాటు ఎన్నో ఔషధ గుణాలను, బీజాలను తీసుకొచ్చేది. అవి ఇంద్రకీలాద్రి సమీపంలో మొలకెత్తేవట.దీనితో ఆ నేలంతా సస్యశ్యామలమైన కారణంగా' బీజపురి ' అయింది.కాలక్రమంలో బీజవాడ బెజవాడగా మారిందంటారు. అక్కడే అర్జునుడు కిరాత రూపంలో ఉన్న శివునితో పోరాడి పాశుపతాస్త్రాన్ని సాధించి విజయుడయ్యాడని అందువల్ల " విజయ "వాడ అయిందంటారు.

**విజయదశమి సందర్భంగా అందరికీ విజయాలు చేకూరాలని నన్నయవాణి ఆకాంక్ష!!**

# వుండవల్లి బాపిరాజు ఎండోమెంట్ బహుమతి



రిజిస్ట్రార్ అశోక్ కు చెక్కు అందిస్తున్న ఆచార్య ఐ.దోసగిరిరావు



**27.09.22 (మీడియాసెల్)** "మేజర్ శ్రీ వుండవల్లి బాపిరాజు ప్రైజ్" పేరుతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాలుగు లక్షల రూపాయల ఎండోమెంట్ బహుమతిని అందజేసారు. మంగళవారం యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ ను కలిసిన బాపిరాజు పూర్వ విద్యార్థులు ఆచార్య ఇళ్ళ దోసగిరిరావు, డా.బి.వి.వి.బాలకృష్ణ కలిసి నాలుగు లక్షల రూపాయల చెక్కును, లెటర్ ను రిజిస్ట్రార్ కు అందజేసారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ మేజర్ వుండవల్లి బాపిరాజు వి.ఎస్.ఎం కళాశాల



మేజర్ వుండవల్లి బాపిరాజు

రామ చంద్రపురంలో మూడున్నర దశాబ్దాలు రాజనీతి ప్రభుత్వ పాలనా శాఖ అధ్యక్షులుగా పనిచేసారని అన్నారు. గత ఏడాది నవంబర్ లో నన్నయ విశ్వ విద్యా లయాన్ని సందర్శించి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు నాయ కత్వంలో విశ్వ విద్యాలయం సాధించిన ప్రగతిపై సంతృప్తిని వ్యక్తం చేసారన్నారు. విశ్వ విద్యాలయ అభివృద్ధిలో భాగంగా బాపిరాజు నాలుగు లక్షల రూపాయలను విశ్వ విద్యా లయానికి విరా ళంగా అందిచారని అన్నారు. ఈ నాలుగు లక్షల రూపాయలపై వచ్చే వడ్డీని ప్రతీ సంవత్సరం నాలుగు భాగాలుగా ఎండో మెంట్ బహు మతులను అంది స్తామన్నారు. విశ్వ విద్యాలయం పరిధిలో బి.ఎ.లో ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థికి, బి.ఎ. పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులో ప్రథమ స్థానం, ఎం.ఏ పొలిటికల్ సైన్స్ / పొలిటిక్స్ లో ప్రథమ స్థానం మరియు ఎం.ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన నాలుగు కేటగిరీల విద్యార్థులకు నాలుగు లక్షల రూపాయలపై వచ్చే వడ్డీని నాలుగు ఎండోమెంట్ బహు మతులుగా అందిస్తా మన్నారు. ఇటువంటి ఎండోమెంట్ బహు మతులను ఆదర్శంగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు రావాలని ఆహ్వానించారు. తద్వారా ప్రతీ సంవత్సరం విద్యార్థులకు వారి పేర్లతో ఎండోమెంట్ అవార్డులను అందించ వచ్చునని, విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బాపిరాజు పూర్వ విద్యార్థులు ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ఆచార్య ఇళ్ళ దోసగిరిరావు, డా.బి.వి.వి.బాలకృష్ణ పాల్గొన్నారు.

# నన్నయలో గుర్రం జాషువా జయంతి

**28.09.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో పద్మభూషణ్ గుర్రం జాషువా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా వినుకొండలో పుట్టి విశ్వనరునిగా ఎదిగిన గుర్రం జాషువా తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేసారని అన్నారు. వెనుకబడిన వర్గాల సమస్యలను సాహిత్య సాధనంతో ప్రశ్నించి, ప్రజలను చైతన్యపరచిన నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు. జాషువా రచనలు సమాజాన్ని జాగృతం చేసాయని, నూతన ఆలోచనలతో సాహిత్యాన్ని నడిపించాయని తెలియజేసారు. తెలుగు శాఖాధ్యక్షులు డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్,



జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్

అధ్యాపకులు డా.టి.సత్యనారాయణ మాట్లాడుతూ కులమాతాలుగీచుకున్న గీతలజొచ్చి, పంజరాన కట్టువడను నేను, నిఖిలలోకమెట్లు నిర్ణయించిన నాకు, తిరుగులేదు విశ్వనరుడనేను!! అని తెలిపిన జాషువా తెలుగు సాహిత్యంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. తెలుగు సాహిత్యంలో గబ్బిలాన్ని కథవస్తువుగా చేసుకొని పేదల కష్టాలు, కనీళ్ళ ప్రపంచానికి తెలియజేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్‌పై వర్క్ షాప్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో శనివారం వర్క్ షాప్ ను నిర్వహించారు. "సిములేషన్ ఆఫ్ ఎలక్ట్రిక్ సర్క్యూట్స్ యూజింగ్ ఆర్కెడ్" అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్ లో ఇడహు యూనివర్సిటీ చైనా, సుచో యూనివర్సిటీ యూ.ఎస్.ఎ విజిటింగ్ ఫ్యాకల్టీ గోగినేని మోహన్ కీలక సందేశాన్నందించారు. ఎలక్ట్రికల్ సర్కుట్లుని నెట్ వర్క్ థీరమ్స్ ఉపయోగించి ఆర్కెడ్ సాఫ్ట్ వేర్ ద్వారా పరిష్కరించే మార్గాలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ హాజరై విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు చక్కని కార్యక్రమాలను నిర్వహించడానికి సహకరిస్తున్న వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ లకు ధన్యవాదాలు తెలిపారు. గోగినేని మోహన్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో సహకారాన్ని అందిస్తున్నారని చెప్పారు. వారి సహకారంతో విద్యార్థులు వివిధ ప్రాజెక్టులు నిర్వహిస్తున్నారని, నూతన ఇంజనీరింగ్ విజ్ఞానాన్ని అందుకుంటున్నారని తెలిపారు. చక్కని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బి.సుధాకిరణ్ కు మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా గోగినేని మోహన్ ను, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ ను విభాగాధ్యాపకులు సన్మానించి జ్ఞాపికను అందజేసారు.



మోహన్ ను సన్మానిస్తున్న ఇంజనీరింగ్ అధ్యాపకులు


# పరిశోధనలలో శాస్త్రీయ దృక్పథం పెరగాలి


వ్యాసపరిమళం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## - వ్యాస పరిమళం ఆవిష్కరణ

తెలుగు భాషాసాహిత్య పరిశోధనలలో శాస్త్రీయ దృక్పథం పెరగాలని, సాహిత్యం సమాజహితంగా ఉండాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యాపకులు డా. తరపట్ల సత్యనారాయణ రచించిన "వ్యాస పరిమళం" గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని గురువారం విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, విశిష్ట అతిథిగా నాగార్జున యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి మరియు విశ్వవిద్యాలయ అధికారులు హాజరై వ్యాసపరిమళం గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తెలుగువిభాగాధ్యాపకులు డా. తరపట్ల సత్యనారాయణ తెలుగుభాషాశాస్త్రం, సాహిత్యం, దళితవాదం, స్త్రీవాదం, జానపదం, సంకీర్తన వంటి విషయాలపై 28 వ్యాసాలతో "వ్యాసపరిమళం" పుస్తకాన్ని రచించడం హర్షనీయమని అభినందించారు. విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖ ఎంతో ఉత్సాహంతో వివిధ విద్యాపరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలుగుభాషా సాహిత్యాలలో ఎన్నో పరిశోధనలకు అవకాశాలు ఉన్నాయని, కానీ శాస్త్రీయ పరమైన పరిశోధనలపై పరిశోధకులు దృష్టిసారించాలని అన్నారు. వివిధ ప్రాంతాల మధ్య ఉన్న సాహిత్యం ఏవిధంగా ఉంటుందనే అంశాలపై తులనాత్మక పరిశోధనలు చేయాలన్నారు. సాహిత్యం సమాజ పరిస్థితులపై, స్థానిక వాతావరణంపై, మనసు ఆవిష్కణలపై ఆధారపడి ఉంటుందన్నారు. నాగార్జున యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి మాట్లాడుతూ వ్యాసపరిమళం అందరూ చదవి ఆస్వాదించదగిన పుస్తకమన్నారు. వ్యాసపరిమళంలో సినారె వ్యాసం ఆకర్షనీయంగా ఉందన్నారు. భావిపరిశోధకులు లోతైన పరిశోధనలు చేయాలని, సంఘసంస్కరణ దృక్పథాలను అలవర్చుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె. రమణేశ్వరి, డా. వి. పెర్సిస్, డా. కె. సుబ్బారావు, తెలుగుశాఖ అధ్యాపకులు డా. కె. వి. ఎన్. డి. వరప్రసాద్, డా. తలారివాసు, అధ్యాపకులు, పరిశోధక, తెలుగు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయులు మహాత్మగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి


చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వీసీ

**02.10.22 (మీడియాసెల్)** మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సంద ర్భంగా ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు చిత్ర పటా నికి పూలమాలికలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారత దేశానికి శాంతి, అహింస, ప్రేమ అను నినాదాలతో స్వాతం త్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ప్రపంచ దేశాలు గాంధీజీ సిద్ధాంతాలను అనుసరిస్తున్నాయన్నారు. విద్యావేత్తగా, సంఘసంస్కర్తగా, గొప్ప మానవతావాదిగా ఎదిగిన గాంధీజీని మనమంతా ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలతో జీవించాలన్నారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశ ప్రధానమంత్రిగా ఎన్నో సంస్కరణ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఏ ఒక్కరు ఆకలితో చావరాదని, అందరికీ ఆహారాన్ని అందించాలని వారు చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యోగివేమన విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యులు డా.ఎం. సుభాష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఎం. గోపాలకృష్ణ, యూనివర్సిటీ లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు మరియు ఆయా విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట యోధుడు భగత్ సింగ్


భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వీసీ

**28.09.22 (మీడియాసెల్)** స్వాతంత్ర్య ఉద్యమంలో రాజీలేని పోరాటం చేసిన యోధుడు భగత్ సింగ్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. బుధవారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్ లో భగత్ సింగ్ చిత్రపటానికి వీసీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ చిన్న వయస్సు నుండి దేశభక్తితో పోరాటయోధుడుగా భగత్ సింగ్ ఎదిగారని అన్నారు. 1907 సెప్టెంబర్ 28లో జన్మించిన భగత్ సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో చాలా చురుగ్గా పాల్గొన్నారన్నారు. రష్యా విప్లవానికి ఆకర్షితులయ్యారని, జలియన్ వాలాబాగ్ ఉదంతం కింద ఉన్న రక్తపు మట్టిని తిలకంగా దిద్దుకొని స్వాతంత్ర్య పోరాటం సాగించారని చెప్పారు. చిన్న వయస్సులోనే ఉరిని ముద్దాడిన భగత్ సింగ్ వీరమరణంతో అనేక మంది యువకులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. భగత్ సింగ్ ధైర్య సాహసాలను, పోరాటపఠిమను, దేశభక్తిని ప్రశంసిస్తూ ఘననివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు మరియు ఎ.బి.వి.పి విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడెంలో కోకో కోలా ప్లేస్మెంట్ డ్రైవ్



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయయం తాడేపల్లిగూడెం ప్రాంగణంలో బుధవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో శ్రీసర్వారాయ సుగర్స్ (కోకో-కోల కంపెనీ ఫ్రాంచైజ్) ఈ నియామకాలు చేపట్టింది. ఈ నియామకాలకు ఏలూరు,గూడెం, నల్లజర్ల,రాజమండ్రి, అమలాపురం తదితర ప్రాంతాల నుండి 40 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ కెమిస్ట్రీ అభ్యర్థులు పాల్గొన్నారు. అభ్యర్థులకు రాతపరీక్షా, ప్రిలినమరీ ఇంటర్వ్యూల ద్వారా సుమారు 20 మందిని ఫైనల్ ఇంటర్వ్యూరౌండ్ కి అర్హత సాధించారు. ఈ నియామక ప్రక్రియ ప్రిన్సిపాల్ ఆచార్య కొట్టి శ్రీ రమేష్ పర్యవేక్షణలో జరిగాయి. ఎంపిక అయిన అభ్యర్థులు క్వాలిటీ కంట్రోల్ అండ్ క్వాలిటీ అస్సురన్స్ విభాగాలలో, 2.5 లాక్స్ ప్యాకేజీతో పనిచేయవలిసి ఉంటుంది.

# గూడెంలో ఘనంగా ఫార్మసిస్టుల దినోత్సవం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,ఫార్మసీ విభాగం, ప్రపంచ ఫార్మసిస్టల దినోత్సవం 2022 సందర్భంగా మెగార్యాలీని నిర్వహించారు. సమాజంలో ఫార్మసిస్ట్ యొక్క ప్రాముఖ్యాన్ని ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఫార్మసీ విభాగం మెగా ర్యాలీని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి ఇన్ ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సాంబశివరావు, ప్రత్యేక అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ తాడేపల్లిగూడెం జి. జె. ప్రసాద్, విశిష్ట అతిథిగా ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీరమేష్ విచ్చేసి మెగా ర్యాలీని ప్రారంభించారు. మెగా ర్యాలీ కార్యక్రమాన్ని ఫార్మసీ విభాగం కోర్స్ కోఆర్డినేటర్ డా.హీరా బట్టు, స్టాఫ్ సభ్యులు డా. ఎల్. సురేంద్ర బాబు మరియు శ్రీమతి పి. అరుణ ఆధ్వర్యంలో ర్యాలీ సాగింది. విద్యార్థులు అవగాహన ప్లకార్డులతో చురుకుగా పాల్గొని తాడేపల్లిగూడెం పట్టణ ప్రాంతమంతా ఔషధ విక్రేతల ప్రాముఖ్యతను తెలియజేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. ఆరోగ్యవంతమైన ప్రపంచం కోసం దేశంలో ఫార్మసిస్ట్‌లు ఏకమయ్యారనే నేపథ్యంతో ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యంపై ఫార్మసీ యొక్క వృత్తి సానుకూల ప్రభావాన్ని ప్రదర్శించడం మరియు వారి మధ్య సంఘీభావాన్ని మరింత బలోపేతం చేయడం ముఖ్య లక్ష్యం. 2009లో అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ద్వారా ఫార్మసిస్టల దినోత్సవ వేడుకని ప్రతి సంవత్సరంనిర్వహించబడుతుంది. ఈ వేడుక ఫార్మసీ వృత్తి యొక్క ప్రాముఖ్యత ప్రోత్సహించడానికి అవకాశాన్ని అందిస్తుంది. ఫార్మసిస్ట్‌లు ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి వారి అనుభవం, జ్ఞానం మరియు నైపుణ్యంతో ప్రజలు అత్యుత్తమ ఔషధాలను పొందడానికి కారణం అవుతుంది. ఫార్మసిస్ట్ యొక్క సామర్థ్యం ద్వారా కోవిడ్ 19 మహమ్మారి పురోగతికి ఆటంకం కలిగించి ప్రపంచ ఆరోగ్యం మరియు శ్రేయస్సు మెరుగ్గా తిరిగి నిర్మించడానికి ఫార్మసిస్ట్ లు ఎంతో కృషి చేస్తున్నారని వక్తలు తెలియజేశారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం



ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫస్ట్ వరల్డ్ కమ్యూనిటీ ఫౌండర్ చైర్మన్ డా. సికె. అశోక్ కుమార్ హాజరై ఉపన్యసించారు. పర్యాటక రంగం రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని, ఈ కోర్సు చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్ లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. గోదావరి జిల్లాలో కేరళ వంటి అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని గోదావరి ప్రాంతాలను పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చేయవచ్చున న్నారు. తద్వారా స్థానిక ప్రజలకు, విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ అధ్యాపకులు అశోక్ కుమార్ ను సన్మానించి అభినందించారు.

# నన్నయవాణి మూడో ఏడాదిలోకి..

**అభిప్రాయ మాలిక**


## విశ్వవిద్యాలయ చరిత్రకు సాక్షిగా నన్నయవాణి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సమాచారాన్ని ఎప్పటికప్పుడు అక్షరబద్ధం చేయడమే కాకుండా వాటిని ఒక చరిత్రగా భద్రపరచడానికి నన్నయవాణి దోహదపడుతుంది. ఇదొక బెస్ట్ ప్రాక్టీస్. విశ్వవిద్యాలయాల్లో మేగజైన్స్, జర్నల్స్ ఉంటాయి. కానీ ప్రతి వారమూ నన్నయవాణి తీసుకొని రావటం చాలా కష్టసాధ్యమైన విషయం. నన్నయవాణి ద్వారా విశ్వవిద్యాలయ సమాచారం, నన్నయ ఖ్యాతి, ప్రగతి గురించి మన రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాలకు వెళుతోంది. IQAC, NAAC దృష్ట్యా పత్రిక సమాచార నిధి అవుతుంది. ప్రతి వారం పత్రిక కోసం, అందులోని విశేషాల కోసం ఎదురు చూసే పాఠకులు ఎక్కువగానే ఉన్నారు. అటువంటి వారి స్పందన వింటున్నప్పుడు మంచిపని కోసం కష్టం మరిచిపోయి మరింత ఉత్సాహంగా నన్నయ టీం ముందుకు వెళ్తున్నారు. నన్నయ వాణి ఒక చరిత్ర అవుతుంది. సందర్భానుసారంగా వస్తున్న సంపాదకీయాలు, మంచిమాట, ప్రతిభావాణి, పుస్తక సమీక్ష,జాతీయ పండుగలు,మహనీయుల స్మరణ వంటివి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తున్నాయి. ఈ సందర్భంగా నన్నయవాణికి సహకారం అందిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**-ఆచార్య మొక్కా జగన్నాథరావు**
**ఉపకులపతి , ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**

## నన్నయ అభివృద్ధికి దర్పణం నన్నయవాణి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి దర్పణంగా నన్నయవాణి ఉంది. విశ్వవిద్యాలయంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని ప్రతి వారం నన్నయవాణి సంచిక ద్వారా ఉద్యోగులకు, ప్రజలందరికీ తెలుస్తుంది. యూనివర్సిటీ వెబ్సైట్ www.aknu.edu.in. నిక్షిప్తం చేస్తున్నారు ఇది విశ్వవిద్యాలయం సమాచార రికార్డింగ్ డేటాగా కూడా ఉపయోగపడుతుంది. విశ్వవిద్యాలయం త్వరలో నాక్ గుర్తింపు సాధనకు కృషి చేస్తున్న నేపథ్యంలో నన్నయవాణి సమాచారం ఎంతో ప్రయోజనకరంగా ఉంది. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగంగా సృజనాత్మక ఆలోచనతో నన్నయవాణి స్థాపించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి కృతజ్ఞతలు, ప్రతివారం నన్నయవాణి సంచికను అందిస్తున్న సంపాదకులకు అభినందనలు, నన్నయవాణి పాఠకులకు శుభాకాంక్షలు.

**- ఆచార్య టి.అశోక్**
**రిజిస్ట్రార్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**

## నాణ్యమైన బాణీ... నన్నయవాణి



నన్నయ వాణి ప్రారంభించిన అనతి కాలంలోనే విశ్వవిద్యాలయం ఖ్యాతిని దశదిశలా ఇనుమడింపచేసింది.వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధిని విశ్వవ్యాప్తం చేసింది.డిజిటల్ యుగంలో ఇది సునాయాసంగా సాధ్యమైంది.యూనివర్సిటీలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పలువురికి తెలియచేయడంతో పాటు, ప్రముఖుల గురించి ప్రత్యేక వ్యాసాలు రాయించడం గొప్ప విశేషం.ఇప్పటి తరానికి అవి చాలా అవసరం.దేశంలో చాలా విశ్వవిద్యాలయాలు ఇలాంటి న్యూస్ లెటర్లు ప్రచురిస్తున్నా, చాలా ప్రొఫెషనల్ గా వస్తున్న నన్నయవాణి అన్నింటి కంటే ప్రత్యేకం.. NAAC, NIRF లాంటి జాతీయ సంస్థలు ఇలాంటి ప్రచురణలను ప్రోత్సహిస్తూ వాటికి ప్రత్యేక మార్కులు కేటాయించడం విశేషం..అలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని నన్నయ విశ్వవిద్యాలయం ఇలాంటి వరవడికి శ్రీకారం చుట్టడం అనేక విశ్వవిద్యాలకు మార్గదర్శక మయింది..ముందు,ముందు మరిన్ని విశేషాలతో, విషయాలతో తన ప్రస్థానాన్ని కొనసాగించి విశ్వవిద్యాలయ ప్రఖ్యాతిని మరింత పెంచాలని కోరుకుంటూ...శుభాకాంక్షలు.. మొక్కవోని దీక్షతో ఈ పత్రికను ప్రోత్సహిస్తున్న వైస్ ఛాన్సలర్ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి ప్రత్యేక అభినందనలు.. మిత్రబృందానికి ముఖ్యంగా దీని సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తున్న సోదరుడు ఆనంద్,డా.వాసుకు శుభాకాంక్షలు!!

**- ఆచార్య పీటా బాబీవర్ధన్, జర్నలిజం విభాగం, ఆంధ్ర విశ్వవిద్యాలయం.**

## అతి తక్కువ ఖర్చుతో అందించడం గొప్ప విషయం

వార్తాపత్రికకు ఉన్న అన్ని లక్షణాలతో ప్రతీ వారం విశ్వవిద్యాలయం నుండి విడుదల అవుతున్న నన్నయవాణి అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి సమాచారాన్ని అందించే గొప్ప సాధనం. ప్రతీ సోమవారం నన్నయవాణి అన్ని వాట్సప్ గ్రూప్ లలో హల్ చల్ చేస్తుంది. విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, కళాశాల యాజమాన్యాలు ఇలా అన్ని వర్గాల వారికి నిమిషాల వ్యవధిలో అన్ని గ్రూప్ లకు చేరిపోతుంది. రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వీసీ గారికి, సంపాదకులకు అభినందనలు.

**- డా.కె.సుబ్బారావు ప్రిన్సిపాల్ , యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్**

## నన్నయ్య వాణి ఈ గోదావరి బాణీ



ఈ గౌతమి తీరంలో విశ్వవిద్యాలయం ఏర్పడిన నాటి నుండి స్థానిక గోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది. ప్రజల మనోభావాలకు అద్దం పడుతుంది.ఇక్కడి సాంస్కృతిక విషయాలకు, ప్రజల ధార్మిక, ఆధ్యాత్మిక, సాహిత్య, రాజకీయ, వివిధ సంస్థలతో మైత్రీ భావాన్ని కలిగి పనిచేస్తుంది. అందువల్లనే విశ్వవిద్యాలయ సమాచార సంచిక నన్నయవాణి రాజమహేంద్రపుర వాణి అయింది. చిన్న సంచికే అయినా నాటి భారతి పత్రికలా విలువైనదిగా వస్తుంది. ఆ కృషి ఈ సంచికలలో కనిపిస్తోంది. విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తోంది. నన్నయవాణి ద్వారా ప్రజలలో ఒక భావోద్వేగసంయమనం ఏర్పడుతోంది. పత్రికను స్థాపించిన వీసీ జగన్నాథరావుగారికి,చక్కగా నడిపిస్తున్న సంపాదక మండలికి నా శుభాకాంక్షలు.

**- ఎర్రాప్రగడ రామకృష్ణ, ప్రముఖ సాహితీవేత్త**

## విశ్వవిద్యాలయ సమాచార నిక్షిప్తానికి విస్తృత కృషి

విశ్వవిద్యాలయ సమాచారానికి ఆధారంగా నన్నయవాణి కృషి చేస్తోంది. ఎల్లప్పుడూ చక్కని సమాచారంతో ఉపకులపతి వారి సమర్థ నాయకత్వంతో వెలువడుతున్నాయి. వివేకం అనేది ఒక నిధి. విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరి ఎదుగుదల, అభివృద్ధికి నన్నయ వాణి దోహదపడుతున్నందుకు నాకు సంతోషంగా ఉంది. ఈ వార్షిక సంచిక సందర్భంలో సంపాదక మండలికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**- ఆచార్య ఎస్.టేకి , ఓ.ఎస్.డి. ప్రిన్సిపాల్,**
**విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల.**

## అంతర్జాతీయంగా నన్నయ సమాచారం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని విద్యాపరమైన, పరిశోధనా పరమైన, సాహిత్య సాంస్కృతికపరమైన సమాచారం, కార్యక్రమాలు అంతర్జాతీయంగా ఉన్న విద్యావేత్తలకు, ఆచార్యులకు నన్నయవాణి ద్వారా అందుతున్నాయి. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఉమ్మడి గోదావరి జిల్లాలో ఉన్న అన్ని డిగ్రీ పీజీ కళాశాలలకు విశ్వవిద్యాలయ సమాచారం ప్రతి వారం చేరుతుంది. వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు గారి బ్రెయిన్ చైల్డ్ గా నన్నయవాణి స్థాపించబడి దినదినాభివృద్ధి చెందుతుంది. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలో విజయవంతంగా అడుగుపెడుతున్న మన నన్నయవాణికి శుభాకాంక్షలు.

**- ఆచార్య పి.సురేష్ వర్మ,, డీన్, అకడమిక్ అఫైర్స్**

## గూడెం క్యాంపస్ ప్రగతికి దోహదం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ లోని వివిధ విద్యాపరమైన విషయాలు, కార్యక్రమాలన్నీ విద్యార్థులకు తెలియటానికి, అవగాహన కలిగిస్తూ క్యాంపస్ ప్రగతికి నన్నయవాణి ఎంతో దోహదపడుతుంది. మంచిమాట, ఎడిటోరియల్స్, బుక్ రివ్యూ , ప్రతిభావాణి ఎంతో ప్రేరణాత్మకంగా ఉంటున్నాయి. విద్యార్థులతో పాటు ఫ్యాకల్టీకి, సమాజానికి, విద్యావంతులకు విశ్వవిద్యాలయ సమాచారాన్ని చేరవేసే పనిలో నన్నయవాణి కృషి చేస్తోంది. సంపాదక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**- ఆచార్య కె. శ్రీరమేష్ ప్రిన్సిపాల్ ,**
**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, తాడేపల్లిగూడెం క్యాంపస్**

## అన్ని సంఘటనలపై అవగాహన

కాకినాడ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడలో జరిగే కార్యక్రమాలు నన్నయవాణిలో ప్రచురితమవుతున్నాయి. నన్నయవాణి యూనివర్శిటీలో జరిగే అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. సంపాదక మండలికి అభినందనలు.

**- డా.ఎం.కమలకుమారి**
**ప్రిన్సిపాల్, ఎం.ఎస్.ఎన్ క్యాంపస్, కాకినాడ**

## విద్యా కార్యక్రమాలకు సమాచార వేదిక

“నాయకుడు అంటే దారి తెలిసినవాడు, దారిలో వెళ్ళేవాడు, దారి చూపేవాడు.” – జాన్ సి.మాక్స్‌వెల్ మా నన్నయవాణి 2వ వార్షికోత్సవం సందర్భంగా గౌరవనీయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.జగన్నాథరావుగారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నన్నయవాణి ద్వారా యూనివర్శిటీ కార్యకలాపాలు అకడమిక్ కో కరిక్యులర్ మరియు ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ యూనివర్శిటీ యొక్క కమ్యూనిటీలో విస్తృతంగా వ్యాపించి, ప్రయోజనం చేకూర్చాయి. యూనివర్సిటీని వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, ప్రతి వారం బులెటిన్‌ను సకాలంలో విడుదల చేయడం వెనుక పాల్గొన్న వ్యక్తులందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**- ఆచార్య కె.రమణేశ్వరి ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ**

## రెండు సంవత్సరాలు - రెండు సద్విషయాలు

సమయపాలన : సోమవారం వేకువ ఝామునే విశ్వవిద్యాలయ విశేషాలతో నన్నయ వాణి తన వాణి వినిపిస్తోంది. ఇది నన్నయవాణి సిబ్బంది యొక్క సమయపాలనను తెలియచేస్తుంది. సమతుల్యత : విశ్వవిద్యాలయ మెయిన్ కాంపస్ మరియు పి.జి సెంటీర్ల విశేషాలు, సంపాదకీయం, మంచిమాట, విద్యార్థుల విజయాలు వంటి విషయాల మధ్య సమతుల్యతను పాటిస్తుంది. విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది యొక్క సృజనాత్మకతకు వేదికగా నిలుస్తుంది. ఎటువంటి ఆటంకాలు లేకుండా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నన్నయవాణికి అభినందనలు తెలియజేస్తున్నాను.

**- డా.వి.పెర్సిస్, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్**

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in